క్లుప్తంగా

క్రమశిక్షణతో లక్ష్యం చేరుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి లక్ష్యం చేరుకోవాలని డీఎంహెచ్ఓ రవిరాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం శ్రీచైతన్య ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ఒకేషనల్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని, రాబోయే రోజుల్లో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చల్లాల మోజెస్, ప్రిన్సిపాల్ ఇనుపనూరి పుల్లారావు, వైస్ ప్రిన్సిపాల్ తిరుమలేష్, అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, విజయ్, సురేందర్, కళావతి, రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి కల్యాణం



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ మినీ కన్వెన్షన్ ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ యజమాని పర్కాల శ్రీనివాస్ రెడ్డి, హేమలత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, పుష్పలత, ముత్యం వెంకన్నగౌడ్, మురళీధర్ రెడ్డి, తేళ్ల శ్రీనివాస్, మార్నేని రఘు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలి

పెద్దవంగర: ప్రజలు మూఢనమ్మకాలను వదిలి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని ఏఎస్సై మదాయత్ అలీ పేర్కొన్నారు. మండలంలోని పోచంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి కళాజాతా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ సుధాకర్, సతీష్, తిరుపతి, పృథ్వీరాజ్, స్థానికులు పాల్గొన్నారు.

అభినందనీయం

మరిపెడ రూరల్: తొర్రూరు లయన్స్ క్లబ్ సేవా తరుణి సేవలు అభినందనీయమని కోర్డినేటర్ వేలూరి శారద, చిల్లంచర్ల హై స్కూల్ హెచ్ఎం మంద జయ అన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా తరుణి అధ్యక్షురాలు తుమ్మూరు శ్రీదేవిరెడ్డి, నాగమణి, ఉపాధ్యాయులు చంద రవీంద్రకుమార్, రాయిపెల్లి యాకయ్య పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం: ట్రస్మా కేసముద్రం జోన్(కేసముద్రం, గూడూరు, ఇనుగుర్తి) నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతంగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ట్రస్మా జోన్ కమిటి అధ్యక్షుడిగా జోగు డాంగయ్య, కార్యదర్శిగా చిన్నాల కట్టయ్య, కోశాధికారిగా మేకల యాకయ్య ఎన్నికైనట్లు తెలిపారు.

సోదరభావంతో మెలగాలి



చిన్నగూడూరు: ప్రతి జర్నలిస్టు సోదరభావంతో మెలుగుతూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ జర్నలిస్టులు గాడిపెల్లి మధు, శ్రీహరి, యాదగిరి, శేఖర్‌ల మాతృమూర్తి దేవకమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు శనివారం దేవకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రూ.9వేల నగదు, క్వింటా బియ్యంను ఎస్సై చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కిరణ్, విష్ణు, సృజన్, తదితరులు ఉన్నారు.

నారాయణ స్ఫూర్తితో ఉద్యమించాలి

నెహ్రూసెంటర్: సీపీఎం నాయకులు అమరజీవి నున్నా నారాయణ స్ఫూర్తితో ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నున్నా నారాయణ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శెట్టి వెంకన్న, సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న పాల్గొన్నారు.
దోర్నకల్: నున్నా నారాయణ పేదల కష్టాలు తెలిసిన నిజమైన కమ్యూనిస్టు నాయకుడని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాస్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. నాయకులు బొమ్మన అశోక్‌కుమార్, నవాబ్, వెంకట్రాములు, మల్లేశం పాల్గొన్నారు.

బీసీ బంద్ సంపూర్ణం

బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో శనివారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ, మాస్‌లైన్ పార్టీల నాయకులతోపాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు రాస్తారోకో నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించి, బీసీల హక్కులను వివరించారు. - సాక్షి నెట్‌వర్క్

గార్ల: బంద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, నాయకులు



మహబూబాబాద్ అర్బన్: నిరసన తెలుపుతున్న టీపీటీఎఫ్ ఉపాధ్యాయులు



కేసముద్రం: వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ..



నెల్లికుదురు: బీసీ బంద్‌లో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు



చిన్నగూడూరు: అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న బీసీ సంఘాల నాయకులు





మహబూబాబాద్ రూరల్: నిరసన తెలుపుతున్న ముస్లింలు



పెద్దవంగరలో..



కురవి: సీరోలు మండలం కొత్తూరు(సి)స్టేజీ వద్ద..



తొర్రూరులో..



మరిపెడ: బీఆర్ఎస్ నాయకుల రాస్తారోకో



మహబూబాబాద్: ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గూడూరు: మండల కేంద్రంలో..



కొత్తగూడ మండల కేంద్రంలో..



దోర్నకల్‌లో నాయకుల ర్యాలీ..



బయ్యారంలో రాస్తారోకో..



దంతాలపల్లి: రోడ్డుపై రాస్తారోకో..



కురవి: బీఆర్ఎస్, సీపీఎం పార్టీల నాయకులు



గంగారంలో..

బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

- ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల: పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం గార్లలోని రైతు వేదిక భవనంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. మన ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తుందన్నారు. అనంతరం గార్ల జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో శనివారం బాలికల జోనల్‌స్థాయి 3 మండలాల క్రీడాపోటీలను ఎమ్మెల్యే కనకయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, కట్టా శ్రీనివాసరావు మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్‌లు అశోక్, జిగట వెంకన్న, హతీరాం, యాకూబ్‌పాషా, ఎం వెంకయ్య, నాగేశ్వరరావు, కిషన్, తహసీల్దార్ శారద, ఎంపీడీఓ మంగమ్మ, సీఐ రవికుమార్, ఎస్సై ఎస్‌కె రియాజ్‌పాషా, ఎంఈఓ వీరభద్రం, హెచ్‌ఎంలు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, శివ పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

రిజర్వేషన్ల అమలు కేంద్రానిదా? రాష్ట్రానిదా?

- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్

కురవి: సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన అసమానతలను తొలగించడానికి రిజర్వేషన్లు అవసరమని, అసమానతలతో బాధపడిన వర్గాలను ముందుకు తీసుకురావడానికి సమాజంలో న్యాయస్థాపనకు రిజర్వేషన్లు అవసరమని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని మోద్గులగూడెం జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా చేపట్టిన బంద్‌కు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రిజర్వేషన్ల అమలు కేంద్రానిదా? రాష్ట్రానిదా? అని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తు జీఓ 9 జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తోట శ్రీరాములు, మల్లయ్య, ఎస్‌కె. సలీం, దీపిక, వీరన్న, రజిత, రమేష్, వెంకన్న, లక్ష్మా, సునీల్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్

వృత్తి ఉద్యోగం.. ప్రవృత్తి సాహిత్యం

- కవిగా, రచయితగా రాణిస్తున్న పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్
- కీర్తిరత్న, కళారత్న, నంది పురస్కారాలతో సత్కారం

సండే స్పెషల్

పెద్దవంగర: పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ సాహిత్య రంగంలోనూ రాణిస్తున్నారు బిర్రు పరమేశ్వర్. చిన్నతనం నుంచే రచన, కవితల్లో మక్కువతో తన కళానైపుణ్యాన్ని సమాజానికి పరిచయం చేస్తూ కవితలు, రచనలతో పలువురి మన్ననలు పొందడంతో పాటు పలు పురస్కారాలు అందుకున్నారు.
తొర్రూరు మండలంలోని నాంచారి మడూర్ గ్రామంలో జన్మించిన బిర్రు పరమేశ్వర్ చిన్ననాటి నుంచే విద్యపట్ల ఆసక్తి చూపారు. ఎంబీఏ పూర్తి చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కొలువు సాధించాడు. ప్రస్తుతం పెద్దవంగర మండలంలోని వడ్డె కొత్తపల్లిలో జీపీ కార్యదర్శిగా గ్రామ అభివృద్ధిపై అత్యంత నిబద్ధతతో పని చేస్తున్నారు.

సాహితీ రంగంలో రాణిస్తూ..

సమాజంలో జరుగుతున్న పరిణామాలు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అతనిని కదిలించాయి. కవితలతో పాటు కథలు, ప్రేమ లేఖలు, సామాజిక అంశాలపై వ్యాసాలు రాసి తన ఆలోచనలు విస్తృతంగా పంచుకుంటున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, త్యాగరాయ గానసభ, లలితకళా వేదిక వంటి ప్రతిష్టాత్మక జాతీయ, రాష్ట్రస్థాయి వేదికలపై తన కవితలు ప్రదర్శిస్తూ అనేక మంది కవులు, రచయితలు, గాయకులతో పాటు విద్యావంతుల హృదయాలను గెలుచుకున్నారు. తన ప్రతిభకు గుర్తింపుగా కీర్తి రత్న, కళారత్న, నంది పురస్కారాలు అందుకున్నారు.



కీర్తిరత్న పురస్కారం స్వీకరిస్తున్న పరమేశ్వర్ (ఫైల్)

సంతోషంగా ఉంది



వృత్తి ఎంత బిజీగా ఉన్నా, మనసు ఇష్టపడే మార్గాన్ని కొనసాగించడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ పంచాయతీ కార్యదర్శిగా ప్రజలకు సేవ చేయడం ఒక తృప్తి అయితే, కవిగా నా భావాలను వ్యక్తం పర్చడం మరో ఆనందం. - బిర్రు పరమేశ్వర్

సకాలంలో ప్రారంభించాలి

కురవి: ఖరీఫ్-2025 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సీరోలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. సకాలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేసేందుకు సమాయత్తం కావాలని తహసీల్దార్ పున్నంచందర్ సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం, ఆర్ఐ, జీపీఓఎస్‌లు, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

డ్రెయినేజీ మరమ్మతు పనులు పూర్తి

మహబూబాబాద్: రైల్వే అండర్ బ్రిడ్జికి సంబంధించిన డ్రెయినేజీ మరమ్మతు పనులు పూర్తి చేయడం జరిగిందని మున్సిపల్ డీఈ సీహెచ్ ఉపేందర్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి డ్రెయినేజీ పనులు పూర్తి చేశారు. ఈసందర్భంగా డీఈ సీహెచ్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఆ పనులు వాస్తవానికి రైల్వే అధికారులు చేయాల్సి ఉండగా వారు స్పందించకపోవడంతో వాహనాల ఇబ్బందులు చూసి మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. పాత పైపులైన్ తొలగించి కొత్త పైపులు వేసి సమస్య పరిష్కరించామన్నారు.

సేవా దృక్పథం అలవర్చుకోవాలి

తొర్రూరు: విద్యార్థి దశలోనే సేవా దృక్పథం అలవర్చుకోవాలని మహబూబాబాద్ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిందు మాధురి అన్నారు. మహబూబాబాద్ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తొర్రూరులో కొనసాగుతున్న ఏడు రోజుల క్యాంపు శనివారంతో ముగిసింది. స్థానిక ఎస్టీ కళాశాల వసతి గృహంలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీతో కలిసి ప్రిన్సిపాల్ మాట్లాడారు.

హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న యమగాని వెంకన్న

మరిపెడ/మరిపెడ రూరల్: కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే మంత్రుల ఇళ్లు ముట్టడిస్తామని జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న హెచ్చరించారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాలులో సంఘం మహాసభలో వారు మాట్లాడారు. ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ సీఎంకు, మంత్రులకు అనేక సార్లు వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదన్నారు. అనంతరం మండల సంఘాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వీరగాని శ్రీనివాస్, గాదెగాని నాగన్న, యాకన్న, బోడపట్ల రాజశేఖర్, తండ సతీష్, శ్రీను, బుచ్చిరాములు, రాందా పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

మహబూబాబాద్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ టి.రాజేశ్వర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో మృతి చెందిన మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించి ఈఎస్ఐ, ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగన్న, ఎల్లయ్య, మనోహర్, సైదులు, పుష్పరాజ్, జగన్, శ్రీకాంత్, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చికిత్స పొందుతున్న యువకుడి మృతి



రాజు(ఫైల్)

కేసముద్రం: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. ఇనుగుర్తి ఎస్సై కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇనుగుర్తి గ్రామానికి చెందిన ఆలకుంట్ల రాజు(27) అనే యువకుడు 8 సంవత్సరాల క్రితం వరంగల్ పీజీటీ కాలేజీలో పాలిటెక్నిక్ చదువుతున్నప్పుడు, ఓ యువతితో పరిచయం ఏర్పడింది. కొద్దిరోజుల తర్వాత ఆ పరిచయం ప్రేమగా మారింది. దీంతో వారిద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత ప్రేమవివాహానికి ఇంట్లో వారు ఒప్పుకోవడంలేదని, ఇక మీదట తనతో మాట్లాడే ప్రయత్నం చేయవద్దని ఆ యువతి తెలిపింది. అప్పటి నుంచి మానసికంగా బాధపడుతున్న అతడు తీవ్ర మనస్తాపానికి గురై, ఈనెల 15న గడ్డి మందు తాగాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా విషయాన్ని చెప్పడంతో, 108లో ఎంజీఎంకు తరలించారు. అక్కడి నుంచి తొర్రూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి తండ్రి కోరుమల్లు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతున్న వివాహిత..

మహబూబాబాద్ రూరల్: చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ మహనగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఆత్మకూరు వసంత లక్ష్మి(48), సునీల్ కుమార్ దంపతులు జిల్లా కేంద్రంలో ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఈక్రమంలో వసంతలక్ష్మి ఆరోగ్యం సరిగా లేక మతిస్థిమితం లేక ఉంటుంది. ఈనెల 8వ తేదీన ఒకేసారి 10మాత్రలు వేసుకోగా చిరాకుగా ప్రవర్తించడంతో కుమారుడు దైవజ్ఞ గమనించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. భర్త సునీల్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తెలంగాణ ఉద్యమ కళాకారుడు..

మహబూబాబాద్ రూరల్: తెలంగాణ ఉద్యమ కారుడు, కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు భూక్య సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందగా శనివారం ఆయన మృత దేహాన్ని పలువురు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, ఎల్.హెచ్.పీ.ఎస్ జిల్లా నాయకులు మంగీలాల్, సీపీఐ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వీరవెల్లి రవి పాల్గొన్నారు.


తప్పిపోయిన వృద్ధుడు మృతి

నెల్లికుదురు: మతి స్థిమితం కోల్పోయిన వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నైనాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నైనాల గ్రామానికి చెందిన మహ్మద్ నూర్ (80) గత కొద్దికాలం నుంచి మతి స్థిమితం కోల్పోయి తిరుగుతునట్లు తెలిపారు. ఈనెల 14న ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. గ్రామ పరిధిలోని మహ్మద్ నూర్ పొలంలో శవమై కనిపించాడు. స్పృహ తప్పిపోయి మృతి చెంది ఉంటాడని మృతుడి బంధువు అయిన మహ్మద్ అప్సర్ పాషా ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు

పెద్దవంగర: కారు, ద్విచక్రవాహనం ఢీకొని ఓ వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండల పరిధిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉప్పరగూడెం గ్రామానికి చెందిన ముసుకు సోమయ్య పత్తి బస్తాలను ద్విచక్రవాహనంపై పెట్టుకొని ఇంటికి వస్తున్నాడు. కారు అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో సోమయ్య తల, శరీర భాగాలకు తీవ్ర గాయాలు కాగా కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రారంభిస్తున్న ఆదినారాయణ

బయ్యారం: మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనివారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను పర్సన్ ఇన్‌చార్జ్ ఆదినారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ. 2400 రైతులకు అందించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు మొక్కజొన్నలు విక్రయించకుండా కొనుగోలు కేంద్రంలో విక్రయించాలన్నారు. మొక్కజొన్నలు విక్రయించే రైతులు పట్టాదార్‌పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్‌తోపాటు ఏఈఓల వద్ద నుంచి పంట ధ్రువీకరణపత్రం తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ సురేంద్రబాబు, సిబ్బంది రాజేష్, అనూష, గణేష్, వెంకటేష్, రైతులు సత్యం, వెంకన్న, అజయ్, రమేష్ పాల్గొన్నారు.